పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 8 ప్రభాతవార్త : ప్రింటింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణం లో నూతనంగా నిర్మించి నటువంటి ప్రభుత్వ వృద్ధాశ్రమం, బాలరక్షాబంధన్‌ను సందర్శించారు. వృద్ధా శ్రమంలో వృద్ధులకు ఉండ వలసినటువంటి మౌలిక సదుపాయాల గురించి అధికారులతో చర్చించారు. వయో వృద్ధులకు అవసర మైన సదుపాయాలు సమకూర్చాలని తెలపడం జరిగింది వయో వృద్ధుల ఆశ్రమానికి అవసరమైనటువంటి కిచెన్ రూమ్, వాష్ ఏరియా, నడవడానికి వాకింగ్ ఏరియాను కూడా స్థలాన్ని కేటాయించడం జరిగింది. తదుపరి బాలరక్ష భవన్‌ను సందర్శించి ప్రతి రూమును పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ వనజారెడ్డి, డిఈ దీపక్, డీసీపీవో రత్నం, సతీష్, వెంకటేష్, మేనేజర్ సుగుణమ, ప్రసాద్, సఖి కల్పనా పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

యువత ఆన్‌లైన్ ఆటలకు, బెట్టింగ్‌లకు బానిసలు కావద్దు : సిఐ

దుబ్బాక ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే తేలికగా డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో ఎంతోమంది యువతీ,యువకులు ఆన్లైన్ గేమ్స్,వివిధ బెట్టింగ్ యాప్లకు బానిసలై, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లోనే ఉండి ఉద్యోగాలు చేస్తూ, వేలకు వేలు సంపాదించవచ్చంటూ సామాజిక మాధ్యమాల్లో యువతి, యువకులు, గృహిణులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, వాటి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా ఇన్స్టంట్ లోన్ యాప్ నిర్వాహకుల ఒత్తిళ్లు, బెదిరింపులతో ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ జరుగుతున్న నేపథ్యంలో యువత ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్ పాల్పడవద్దని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎవరైన మిమ్మల్ని బెదిరింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తే తక్షణమే స్థానిక పోలిస్ స్టేషన్లో సమాచారం అందించాలని సీఐ తెలిపారు.

ప్రత్యేక ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణిని

సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: దివ్యాంగులకు నిర్వ హించే ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు. ప్రతి నెల రెండవ శనివారం ప్రత్యేక ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల మొదటి శనివారం సెలవుకావడంతో మంగళవారం నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రత్యేక ప్రజావాణిలో 23 దరఖాస్తులు వచ్చా యని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లా డుతూ దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి త్వరగా పరిష్కరించాలన్నారు. సదరం సర్టిఫికెట్, రెన్యూవల్‌కు సంబంధిత దివ్యాంగులకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్లో సిటిజన్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని చెప్పారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లో అదనపు కలెక్టర్ మాధురి, డిఆర్ఓ, సంక్షేమ అధికారి వైద్యారోగ్య శాఖ, డీఆర్డీఏ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోసాన్‌పల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన

పోసాన్‌పల్లిలో పర్యటిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

కొమురవెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మండలపరిధిలోని పోసాన్‌పల్లి లో మంగళవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పర్య టించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పాఠశాలలో మధ్యాహ్నా భోజనాన్ని, ల్యాబ్‌ను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థు లతో ముచ్చటించారు. ఆమె వెంట ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, తహసీల్దార్ దివ్య, హౌసింగ్ పిడి దామోదర్‌రావు, మిషన్ భగీరథ ఎఈ, ఎంఈవో, వైద్యాది. కారి, పంచాయతీ కార్యదర్శి, ఐకెసి సిబ్బంది ఉన్నారు.

టేక్మాల్ ఎంపిడివో కార్యాలయాన్ని
జడ్‌పి సిఇవో ఆకస్మిక తనిఖీ

ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

టేక్మాల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: టేక్మాల్ మండల పరిషత్ కార్యాల యాన్ని మెదక్ జిల్లా సీఈవో ఎల్లయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు గ్రామ సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని ఎంపీడీవో విఠల్‌కు సూచించారు. వేసవికాలంలో నీటి వాడకం ఎక్కువ జరుగుతుందని నీటి సరఫరా జరగకపోవడంతో తలెత్తే ఇబ్బందులను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారు లకు సూచించారు. ఇందులో జెడ్పి డిప్యూటీ సీఈఓ రంగచారి, పిఆర్ఎఈ వెంకట్, ఎంపీపీ 'సూపరిండెంట్ రఘునాథ్‌రావు, సిబ్బంది శ్రీనివాస్, మాధవ్‌చారి, హరిసింగ్. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులున్నారు.

చెక్ డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత

బెజ్జంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుండారం గ్రామంలోగల మత్తడి బండకుంటను అభివృద్ధిచేసి చెక్‌డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంగళవారం బిజెపి నాయకులు సాన వేణు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాన వేణు మాట్లాడుతూ గుండారం గ్రామంలో చెక్ డ్యాం ఏర్పాటు చేస్తే గ్రామ చుట్టూ పక్కల గల గ్రామాలైన రేగులపల్లి, చీలాపూర్, పెరుకబండ గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం ఉన్న రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదలకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కెనాల్ కాలువను శాశ్వతంగా ఉండేలా నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ విషయమై మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయన వెంటనాయకులు సొల్లు అజయ్, ఎలుక శ్రీశైలం, కంది రాజు, వడ్లకొండ నరేష్, దారం సతీష్‌రెడ్డి, బుర్ర వినీత్‌కుమార్ తదితరుల ఉన్నారు.



బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సన్న బియ్యం పంపిణీ పేదలకు మేలు

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.. సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేసిన కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 8, ప్రభాతవార్త : మంగళవారం సంగారెడ్డిపట్టణంలోని 3వ వార్డు లో మంగలి కిట్టు, స్వప్న ఇంట్లో కలెక్టర్ క్రాంతి కిట్టు కుటుంబ సభ్యులతో కలసి భోజనం చేశారు. కిట్టు కుటుంబ సభ్యులను కలెక్టర్ సన్న బియ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీతో మా కుటుంబం సంతోషంగా ఉందని కిట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సన్న బియ్యం పథకం మా కుటుంబానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని, ఎంతో మంది పేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకం గా ధన్యవాదాలు తెలిపారు. భోజనం అనంతరం రేషన్ షాపును పరిశీలించి, సన్న బియ్యం పంపిణీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సంగా రెడ్డి జిల్లాలో 846 రేషన్ షాపులకుగాను 3,78,728 రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 7999 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయ డం జరిగింది. సన్న బియ్యం సరఫరా చేయడం

సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీపై ప్రజల నుండి విశేష స్పందన లభి స్తుందని కలెక్టర్ తెలిపాం గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం, వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని తెలిపారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నారని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొను గోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుం దని లబ్ధిదారుస్వయంగా కలెక్టరు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో గుప్పుమన్న గ్రూపు తగదాలు

* ఓ గ్రూప్‌పై మరో గ్రూపు దాడి
* కార్యకర్త తలకు రక్త గాయలు
* పోలీసులకు ఫిర్యాదు

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో వర్గవిబేధాలు బట్టబయలైనాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎన్ఆర్ఐ నాయకున్ని పాదయాత్రకు ఎలా పిలుస్తారని ఓ గ్రూపు నాయకులు మరో గ్రూపు దాడి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నకోడూరు మండల పరిధిలోని రామునిపట్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్ఆర్ఐ కాంగ్రెస్ నాయకుడు హాజరైనారు. పాదయాత్ర అనంతరం సిద్దిపేట సమీపంలోని మిలన్‌గార్డెన్ చౌరస్తాలో టీ తాగుతుండగా మరో గ్రూపుకు చెందిన నాయకులు అక్కడికి చేరుకొని ఎన్ఆర్ఐ నాయకున్ని ఎందుకు పిలిచారు..? ఆ నాయకునికి సిద్దిపేట నియోజకవర్గంలో ఎం పని..? ఆ నాయకుని ఇక్కడ ఎం పని అని ప్రశ్నిస్తూ మరో వర్గం కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదానికి దిగారు. ఇరు గ్రూపుల మధ్య తోపులటచోటు చేసుకుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాసరి మల్లేశంపై దాడికి దిగడంతో తలకు రక్త గాయలైనాయి. దీంతో రెండు గ్రూపుల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో హోటల్‌లోని ఫర్నిచర్ సైతం విరిగిపోయింది. వెంటనే బాధితులు త్రీ టౌన్ పోలీసు స్టేషన్‌లో దాడి చేసిన మరో గ్రూపు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. మొత్తం మీద జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో ఓ గ్రూపు పై మరో గ్రూపు దాడి చేసి కొట్టిన సంఘటన చర్చనీయంశంగా మారింది.

దాడిలో గాయపడిన మల్లేశం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం దామరచెరువు గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిం చారు. అనంతరం రామాయంపేట ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యా లయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కలెక్టర్, రాజీవ్ యువ వికాసం హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కల క్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌక ర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధా న్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆల స్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జర

దామరచెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

గాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపాలని ఆయన క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్స హిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్‌ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగితెలుసుకున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవ కాశాలు కల్పించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోం దని పేర్కొన్నారు.

నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెల కొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకు నేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఈ కార్య క్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో తైబజారు పన్ను భారం

చిరు వ్యాపారులకు గుదిబండగా మారిన వైనం

రామాయంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త : మెదక్ జిల్లా రామాయంపేటలో చిరువ్యాపారు లకు తైబజారు పన్ను గుదిబండగా మారింది. అసలే గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులకు ఈ పన్ను భరించలేనిదిగా ఉంది. దీంతో ఈ పన్నును రద్దు చేయాలని వ్యాపారులు జిల్లా కలెక్టర్‌కు, మున్సి పల్ కమిషనర్‌కు మొరపెట్టుకుంటున్నారు. రామాయంపేట పట్టణంలో పొద్దున్నే గ్రామాల నుంచి బడుగు బలహీన సన్నకారు రైతులు కూర గాయలు, దోసకాయలు, జామ కాయలు తీసుకొచ్చి అమ్ముతుంటారు. తోపుడు బండ్లపై బొమ్మలు, చిన్న చిన్న వస్తువులు అమ్ముకునే చిరు వ్యాపా రుల, ఐస్‌క్రీం సోడాబండ్లతో రోడ్లపై తిరిగేవారు, సీజనల్‌గా వచ్చే సీతాఫలాలు, దుంప గడ్డలు, ఇలా ప్రతి రోజు చిన్న సన్నకారు రైతులు, చిరు వ్యాపారులు కనిపిస్తుంటారు. వ్యాపారంలో వచ్చిన మొత్తంలో కొంత భాగాన్ని తైబజార్‌కు కట్టాల్సి వస్తోంది. గత సంవత్సరం ఈ తైబజార్ వసూళ్లకు నిర్వహించిన వేలంపాటలో ఒక కాంట్రాక్టర్ రూ. 20 లక్షల 1 వేలకు దక్కించుకున్నాడు. ఈమొత్తం చిరు వ్యాపారుల నుంచి వసూలు చేయాల్సి ఉం టుంది. ఒక్కో వ్యాపారి రోజుకు సంపాదించేది కొన్ని వందల రూపాయలలో మాత్రమే. అందులో నుండి తైబజార్ పన్ను చెల్లించడం వారికి భారంగా మారింది. రామాయంపేట మున్సిపాలిటీకి ఆదాయం సంతృప్తికరంగానే ఉంది. సుమారుగా కోటి రూపా యల ఆస్తిపన్ను 15 ఆర్థిక సంఘం నుండి రూ. 50 లక్షల వరకు నిదులు, కొన్ని దుకాణాల కిరా యిలు ప్రధాన ఆదాయ వనరులు. వీటితో పాటు

రామాయంపేటలో చిరు వ్యాపారులు

రాష్ట్ర ప్రభుత్వం నుండి పట్టణ అభివృద్ధికి విడుదలయ్యే గ్రాంట్లు ఇవన్నీ కలిపితే మున్సి పాలిటీకి గణనీయమైన ఆర్థిక వనరులే అందుతు న్నాయి. మెదక్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్‌రావు వచ్చాక తైబజారును రద్దు చేశా రని అక్కడి వ్యాపారస్తులు తెలిపారు. అదేమాదిరిగా చిన్న మున్సిపాలిటీ అయిన రామాయంపేటలో రద్దుచేయాలని, తైబజార్ పన్ను మినహాయించాలని కోరారు. రామాయంపేటలోనూ తైబజార్ పన్ను మినహాయిస్తే ఆర్థికకంగా ఇబ్బందిపడుతున్న వారి పై అనవసర ఒత్తిడిని తగ్గించినట్టు అవుతుందనే వాదన వినిపిస్తుంది. ఆరుగాలం కష్టించి పంటను ఉత్పత్తి చేసే రైతన్నకు ఈ పన్ను భారం నుంచి తప్పించాలని కోరుతున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న వ్యాపారాలతో బతుకుతున్న వారికి ఎలాంటి ఊరట లభించడంలేదు. ఆదాయం తక్కువగా ఉన్న తమకు ఈ పన్ను భారంగా ఉంది. జిల్లా కలెక్టర్ స్పందించి తైబజార్‌ను వెంటనే రద్దు చేసి మమ్మల్ని ఆదుకోవాలి అని వారు కోరుతు న్నారు. చిరువ్యాపారులు,రైతులపై తైబజార్ వంటి పన్నులు విధించడం వారి ఆర్థిక భారాన్ని మరింత పెంచుతోందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం వీరి వినతిని ఆలకించి తైబజార్ మాఫీ చేసి వారిని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద, మధ్య తరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంటగ్యాస్ ధరలు పెంచడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు.పేదలపై భారం మోపే ప్రధాని మోడీ ప్రభు త్వానికి ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదన్నారు. వంట గ్యాస్‌పై రూ.50 పెంచి పేదలపై భారం మోపడం సిగ్గుచేటన్నారు. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెంచడమే పనిగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారు లకు, బహుళజాతి సంస్థలకు లాభం చేకూర్చేలా మోడీ ప్రభుత్వా విధానాలు ఉన్నాయన్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, బన్సీలాల్, మల్లేశం, జనార్థన్, చంద్రం, నరేష్, సంపత్, భిక్షపతి, రాజు, శ్రీను,నరసింహులు,ఐలయ్య, అనిరుడ్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం... ఈ కల్వర్టు నిర్మాణం

కల్వర్టు నిర్మాణానికి సిమెంటు వేసి నీళ్ళు పోయకుండా అలాగే ఉంచిన దృశ్యం

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పంచాయతీ అధికారుల పర్య వేక్షణ లోపం... కాంట్రాక్టర్ నిరక్ష్యం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధి గవలపల్లి జంగరాయి గ్రామాల మధ్య ఏడుల పల్లి దారిలో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాణ్యత లేకుండా నిర్మాణ పనులు జరుపుతున్నారని స్థానికులు తెలిపారు. అనుమతి లేకుండా అసైన్డ్ భూమిలో మట్టిని తవ్వేసి రోడ్డు నిర్మాణ పనులకు వినియో గించాడు. అప్పుడు అధికారులు సదరు కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసు కోలేదని ఆరోపణలు ఉన్నాయి. నేడు కల్వర్టు నిర్మాణ పనుల్లో కూడా జాప్యం చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణానికి సిమెంటు కంకర వేసి వారం గడిచినప్పటికీ ఒక్కసారి నీరు పట్టకుండా వదిలేశారు. ఇలా నిరక్ష్యంగా రహదారి కల్వర్టు పనులు చేపడితే ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వాహనదారులు స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సంపన్నులకు, సామాన్యులకు ఒకే రకమైన భోజనం

-మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

లక్ష్మి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్న నర్సా రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): సంపన్నులకు, సామాన్యులకు ఒకే రక మైన భోజనం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ కుటుంబసభ్యులతో కలిసి సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ ప్రభు త్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని, అర్హులైన వారికి అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా పాలన, సంక్షేమం, రైతు సంక్షేమంతో పాటు రాజీవ్ యువ వికాసం ఇంకా ఇతర పథకాలతో ప్రజాపాలన ప్రజల వద్దకు చేరువ అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొనగారి రాజు, సుఖేందర్‌రెడ్డి, గుంటుకు ఆంజ నేయులు, మల్లేశం, మహేష్, భిక్షపతి, వూడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, బోస్, సమీర్, జంగం రమేష్‌గౌడ్, శివారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, జాలిగామ కరుణాకర్‌రెడ్డి, చెప్యాల శేఖర్, దాతర్‌పల్లి లక్ష్మణ్, జహంగీర్, షాహిద్, జహీర్, జకీర్, అమరేందర్, పిట్ల నాగరాజు, మహిపాల్‌రెడ్డి, అజ్జర్, వెంకటేష్, సాయికుమార్, గిరిపల్లి లింగం, బాల్‌రాజ్‌గౌడ్, కొడకండ్ల బాలు, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

-ఏడిఏ బాబునాయక్

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):

నకిలీ విత్తనాలు అమ్మినా, విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిం చినా చర్యలు తప్పవని గజ్వేల్ ఏడిఏ బాబునాయక్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని రైతు వేదికలో మండలంలోని ఎరువులు, విత్తనాల, పురుగుమందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ బాబునాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలరు విధిగా లైసెన్స్ కలిగి వుండాలని, స్టాకు రిజిష్టరు తప్పనిసరిగా రాయాలని తెలిపారు. విత్తనాల, ఎరువుల ధరల పట్టిక షాపుల ముందర రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేస్తే తప్పకుండా రశీదు ఇవ్వాలని, రైతు సంతకాలు రశీదులో తీసుకోవాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఓ నాగరాజు, ఏఈఓలు, డీలర్లు పాల్గొన్నారు.

పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

ముషీరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పెంచిన వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతూ పేదలు అర్ధాకలితో జీవనం సాగిస్తూ ఉంటే వారిపై ఇంకా వంటగ్యాస్ ధరలు పెంచి, భారం మోపటం సమంజసం కాదని అన్నారు. ఈ నిర్ణయంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని, రాష్ట్రం నుండి కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ఇద్దరూ కూడా వంట గ్యాస్ ధరలు తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను సన్మానించిన టిఎన్‌జిఓ కేంద్రం సంఘం

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదకుమార్ సన్మానించిన టిఎన్‌జిఓ కేంద్ర సంఘం

అప్జల్‌గంజ్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్రం సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ టిఎన్‌జిఓ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేనీ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో టిఎన్‌జిఓ ప్రతినిధులు కె.ఆర్ రాజ్‌కుమార్,కుర్రాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు టన్నుల చెత్తాచెదారాన్ని తొలగించాం

-ఎఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణి

గోషామహల్,ఏప్రిల్ 8ప్రభాతవార్త: యుద్ధప్రతిపాదికపైన తమ పారిశుద్ధ్య కార్మికులతో రహదారులను ఎప్పటికప్పుడు చెత్త చెదారాన్ని ఎత్తివేసి రహదారులను పరిశుభ్రంగా ఉంచడం జరిగిందని గోషామహల్ సర్కిల్ అసిస్టెంట్‌మెడికల్ అధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు.శోభయాత్ర సమయంలో స్వచ్ఛంద సంస్థలు, దేవాలయాల నిర్వాహకులు వేధికలు వేసి దారిపోడవునా ప్రసాదాలు,మంచినీటి ప్యాకెట్ల,ఇతరత్రా వ్యర్థాలను సిబ్బంది యుద్ధప్రతిపాధికపైనతొలగించడం జరిగిందన్నారు.సుమారు 250 మంది జిహెచ్ఎంసి షిపుల ద్వారా నియమించి జిహెచ్ఎంసి సానిటేషన్ విభాగం ఆదనపు కమీషనర్లు రఘుప్రసాద్,వేణుగోపాల్‌రెడ్డిల పర్యవేక్షణలో ఏఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ ఆద్వర్యంలో శోభయాత్ర మార్గంలో రహదారులను శుభ్రం చేసి సుమారు 7టన్నులపైగా చెత్త ఇతరత్రాచెత్తచెదారాన్ని తోలగించినట్లు చెప్పారు.శోభయాత్రను తిలకించేందుకుగాను వచ్చిన ప్రజలకు ఉచితంగా 5మొబైల్ లైట్స్‌లను ఏర్పాటు చేయడం చేశామన్నారు.సిబ్బంది కింది స్థాయి అధికారులు కష్టపడి కలిసికట్టు పని చేసినట్లు చెప్పారు.

ప్రజావసరాలు మేరకు అభివృద్ధి: కార్పొరేటర్ జితేందర్‌నాథ్

అల్వాల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ప్రజావసరాలు మేరకు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్ నాథ్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో 35లక్షలు వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు ద్వారా కాలనీలో సమస్యలు తీరనున్నాయని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రాకేష్ రావు, హనుమంతరావు, యశ్వంత్ రావు, పెంటా రెడ్డి, శేఖర్ రావులుతో పాటుగా కాంగ్రెస్ నేతలు అశోకేరెడ్డి, వెంకటేష్, సంపత్ యాదవ్ దేవేందర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

క్వాంటం హీలింగ్ ద్వారా మానసిక సమస్యలు దూరం

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ప్రతి పదిమందిలో ఒకరు భారత దేశం మానసిక సమస్యలతో బాధ పడుతున్నారు అని ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ శ్రీచందన చెప్పారు. ప్రవర్తన్ సామాజిక సేవా సంస్థ నిర్వహణ లో జరిగిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భం గా డాక్టర్ చందన సంస్థ కార్యలయం లో క్వాంటమ్ హీలింగ్ గురించి అవగాహన ప్రసంగం చేశారు మానసిక సమస్యలు వల్ల కుంగుబాటు ఆత్రుత దీనిద్వారా బి పి షుగర్ వంటి వ్యాధులు బారిన అధిక సంఖ్యలో బాధ పడుతున్నారు అని ఆమె వివ రించారు క్వాంటమ్ హీలింగ్ ఆధునిక వైద్య రంగం లో ప్రపంచ వ్యాప్తం గా గుర్తింపు పొందుతోంది అని తెలిపారు మానసిక వొత్తిడి కుంగుబాటు వంటి సమస్యల నుంచి బయట పడటానికి క్వాంటం హీలింగ్ ప్రత్యామ్నాయ చికిత్సా విధానం అని చెప్పారు ప్రవర్తన్ సభ్యులు జె సి ఐ హైదరాబాద్ మైత్రి అధ్యక్షులు హిరన్మాయి సత్యనారాయణ కొణిజేటి తదితరులు పాల్గొన్నారు

రాజ్‌భూపాల్ గౌడ్‌ను కలిసిన బిజెపి నాయకులు

అత్తాపూర్ ఏప్రిల్8,ప్రభాతవార్త :

బిజెపి రంగారెడ్డి జిల్లా రూరల్ నూతన అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్‌ను బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ కార్యదర్శి పెండ్యాల సురేందర్ రాజేంద్రనగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఓబీసీ మోర్చా డివిజన్ కార్యదర్శి యాదయ్య రావుపర్తి గౌడ్ బాలు గౌడ్ అక్షిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి బహుమతులు ప్రధానం

హైదరాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త : ప్రముఖ రీటైల్ చైన్ అయిన నేషనల్ మార్ట్ ఇండియా కా హైపర్ మార్ట్ తన కస్టమర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రాను తన నాగారం స్టోర్‌లో సగర్వంగా ప్రకటించింది. మార్చి 1 నుంచి మార్చి 31 వరకు నిర్వహించిన ఈ ఫెస్టివ్ ధమాకా లక్కీ డ్రాను డిజైన్ చేశారు. నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యష్ అగర్వాల్ మాట్లాడుతూ... నేషనల్ మార్ట్ తన ఫెస్టివల్ ధమాకా లక్కీ డ్రా గ్రాండ్ ఫినాలేను అద్భుతంగా నిర్వహించామని ఇందులో మొత్తం 222 బహుమతులు ప్రదానం చేసినట్లు తెలిపారు.

తెలుగు సినిమా నిరంతర సేవలకు సమాంతర ప్రదర్శన

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

త్వరలోనే రాష్ట్ర సచివాలయం లో తెలుగు సాంస్కృతిక, తెలుగు సినిమా నిరంతర సేవలకు సమాంతరం పేరుతో రూపొందించిన లఘుచిత్ర ప్రదర్శనను ప్రదర్శింపబోతున్నట్లు సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు వివరిం చారు. ఇందులలో భాగంగా మంగళవారం సచివాలయంలో ముఖ్య మంత్రి కార్యాలయంలో ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ రోహిన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. సచివాలయంలో తాను రూపొందించిన అద్భుతమైన ప్రదర్శనను సమర్పించడానికి సంబంధించి ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమా ర్కను కలవడం జరిగిందని, సానుకూలంగా స్పందించారన్నారు. తన 63 సంవత్సరాలలో తెలుగు సాంస్కృతిక, తెలుగు సినిమా నిరంతర సేవలకు సమాంతరం పేరుతో 175 గణనీయమైన సినీ పుస్తకాలు, వేలాది పత్రికల తెలుగు పత్రాలు,పత్రికలను సూచించే 28 సంవత్సరాల ప్రయత్నాలతో పూర్తి చేసినది "పెద్ద బాల శిక్ష" అని అన్నారు. ఇందులో ఎప్పుడూ, ఏ సినిమా ప్రేమికుడు, జాన పద, రచయిత కూడా ప్రయత్నించారు తదితర అంశాలు పొందు పరచడం జరిగిందన్నారు.

వక్ఫ్‌బోర్డు చట్టంతో మతస్వేచ్ఛ,రాజ్యాంగ హక్కులపై దాడి

-తెలంగాణ జమాతే ఇస్లామీ హింద్

నమావేశంలో మాట్లాడుతున్న మజీద్ షోయబ్,ఉస్మాన్, ఫక్రుద్దీన్, జయాముద్దీన్ అహ్మద్ తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్ 8,ప్రభాతవార్త:

లోక్ సభలో వక్ఫ్ సవరణ చట్టం-2025 ఆమోదం పొందడాన్ని తెలంగాణ జమాతే ఇస్లామి హింద్ (జెఐహెచ్)ఉపాధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షోయిబ్ తీవ్రంగా ఖండించారు, దీనిని మత స్వేచ్ఛ, రాజ్యాంగ హక్కులపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చట్టం వివక్షతతో కూడుకున్నదని ఎందుకంటే ఇది ముస్లింలు తమ మతపరమైన ఆస్తులను సంరక్షించడంలో స్వయంప్రతిపత్తిని హరింపజేస్తుందన్నారు. అదే సమయంలో ఇతర వర్గాల మతపరమైన ట్రస్టులు ప్రభావితం కావన్నారు. ఈ చట్టం 1995 వక్ఫ్ చట్టంలో భారీ మార్పులను తీసుకువస్తుందని ఇది వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతుంది. మతపరమైన మైనారిటీలకు వారి స్వంత మత సంస్థలను నిర్వహించే హక్కును కల్పించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను బలహీనపరుస్తుందన్నారు. పార్లమెంటరీ చర్చ సందర్భంగా అధికారపక్ష సభ్యులు చేసిన తప్పుడు వాదనలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్రాలు హిందూ, సిక్కు ఎండోమెంట్‌ల కోసం ప్రత్యేకమైన చట్టాలను కలిగి ఉన్నాయని, పర్యవేక్షక అధికారులు సంబంధిత మత వర్గాలకు చెందినవారు మాత్రమే ఉంటారని ఆ యన గుర్తు చేశారు. వాస్తవానికి వక్ఫ్ వ్యవహారాల్లో అవినీతి, దుర్వినియోగానికి అనవసరమైన రాజకీయ, అధికార జోక్యం ప్రధాన కారణమని ఆయన అభిప్రాపడ్డారు. లౌకికవాదాన్ని సమర్థిస్తున్నామని చెప్పుకుంటూనే ఈ రాజ్యాంగ విరుద్ధమైన చట్టానికి మద్దతు ఇస్తున్న రాజకీయ పార్టీల పట్ల నిరాశ వ్యక్తం చేశారు. ఈ కపటత్వం రాజకీయ అవకాశవాదం, మోసానికి పరాకాష్టగా చరిత్రలో నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25, 26, 29 లను ఉల్లంఘించే ఈ చట్టాన్ని సవాలు చేయాలని ప్రతిపక్ష నాయకులు, లౌకిక శక్తులు, న్యాయ నిపుణులను మేము కోరుతున్నాము. తమిళనాడు ప్రభుత్వం రాజకీయ జోక్యం, మత స్వేచ్ఛను తగ్గించడంపై ఆందోళనలు లేవనెత్తిన విధంగానే తెలంగాణ ప్రభుత్వం కూడా బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కార్యదర్శి డాక్టర్ ఉస్మాన్, ఫక్రుద్దీన్, మీడియా కార్యదర్శి జయాముద్దీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ సర్కిల్ విద్యుత్ ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం

కార్యక్రమంలో పాల్గొన్న టిజిఎస్‌డిసిఎల్ హైదరాబాద్ మెట్రో జోన్ చీఫ్ ఇంజనీరు చక్రపాణి,డైరెక్టర్లు, సౌత్ సర్కిల్ ఎస్‌ఈ సోమిరెడ్డి

చార్మినార్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త : వినియోగదారుల నుంచి విద్యుత్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్లు నర్సింహులు,నందకుమార్ ,సాయిబాబా,టిజిఎస్‌పిడిసిఎల్ హైదరాబాద్ మెట్రో జోన్ చీఫ్ ఇంజనీరు చక్రపాణిలు పాతబస్తీలోని విద్యుత్ అధికారులు,క్షేత్ర స్థాయి సిబ్బందిని ఆదేశించారు. హైదరాబాద్ పాతనగరం నయాపూల్‌లోని మినర్వా గార్డెన్‌లో సౌతరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన హైదరాబాద్ సౌత్ సర్కిల్ ఇంట్రొక్షన్ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ ఉద్యోగులు,సిబ్బందిని సూచించారు.సౌత్ సర్కిల్ ఎస్‌ఈ సోమిరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు.సౌత్ సర్కిల్ పరిధిలోని పలు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచామని,కేబుల్ పనులు పూర్తి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నర్సింహులు,నంద కుమార్,సాయి బాబా,సౌత్ జోన్ ఎస్‌ఈ సోమిరెడ్డి,చార్మినార్ డిఈ ఎం.శ్రీ ధర్, బేగంబజార్ డిఈ ఫర్వత్ అలీ,అస్మాన్‌ఘడ్ డిఈ విష్ణు వర్ధన్ రెడ్డి,మీరాలం ఏడిఈ వెంకటేష్ గౌడ్,ఫలక్‌నుమా సిబిడి ఏడిఈ మహ్మద్ మక్సూద్,చార్మినార్ సిబిడి ఏడిఈ మహ్మద్ అక్బర్.ఫలక్‌నుమా సిబిడి ఏడిఈ రంజిత్ సింగ్‌తో పాటు సౌత్ సర్కిల్ పరిధిలోని దాదాపు 960 మందివిద్యుత్ అధికారులు,ఉద్యోగులు,ఆర్టిజన్లు పాల్గొన్నారు.కాగా ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా టిజిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారూఖీ రావలసి ఉండగా కొన్ని కారాణాలు వల్ల రాలేక పోయారు. సోమవారం ఉదయం పదిన్నర గంటలు నుంచి మధ్యాహ్నం మూడున్నర గంటలు వరకు జరిగిన సమావేశంలో పాతబస్తీలోని చార్మినార్,బేగంబజార్, ఆస్మాన్‌ఘడ్ డివిజన్‌లకు చెందిన విద్యుత్ ఉద్యోగులు,ఆర్జిజన్లు సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.

సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వం జీవో 21 తీసుకురావడమేమిటి : జెఏసి

ఒ.యూ పరిపాలనా భవనం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

తార్నాక, ఏప్రిల్ 8 ప్రభాతవార్త : యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్ల సమస్య పరిష్కరించకుండా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 21 వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిసెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. జీవో 21కు నిరసనగా మంగళవారం ఒ.యూ పరిపాలనాభవనం ముందు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిసెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్త చేశారు. రాష్ట్రంలో 12 యూనివర్సిటీలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు తరగతులు బహిష్కరించి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ముందు నిరసన తెలియజేశారు. డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన స్కేల్ ఇవ్వాలని లేనిపక్షంలో యూనివర్సిటీ లలో మరో తెలంగాణ ఉద్యమం లా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రేపటినుంచి యూనివర్సిటీ లలో తరగతులను భాహిస్కరించి ఉద్యమం చేయాలనీ నిర్ణయించడం జరిగిందిన్నారు. యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్ల సమస్య పరిష్కరించకుండా జి. ఓ 21 ని తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ జి.ఓ యూజీసీ కి విరుద్ధంగా ఉందని తక్షణమే జి. ఓ 21 ని రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మతేజ, రేష్మారెడ్డి, డాక్టర్ మోడెమ్ రవి, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ తాలపల్లి వెంకటేష్, డాక్టర్ మహేందర్, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ వాణి, డాక్టర్ హరీష్, డాక్టర్ అర్జున్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని అడిగే హక్కు కవితకు లేదు : జాజుల శ్రీనివాస్‌గౌడ్

చిన్న శ్రీశైలంయాదవ్‌ను సత్కరిస్తున్న బిసి నేతలు

సైఫాబాద్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:

అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిరావ్‌పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసే హక్కు ఎమ్మెల్సీ కవిత, బిఆర్ఎస్ ఆధినాయకత్వానికి లేదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పూలే విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని, ప్రస్తుతం అధికారంలో లేనందువల్లనే కొత్త డ్రామకు తెరదించారని ఆయన ఆరోపించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా చిన్న శ్రీశైలం యాదవ్‌ను ఎన్నుకున్న సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు పూలే విగ్రహానికి కనీసం నివాళులు అర్పించిన పాపాన పోలేదని, బిఆర్ఎస్ అధ్యక్ష పదవి, సిఎం పదవి, కార్యనిర్వాహక అధ్యక్షుడి పదివి బిసిలకు ఇవ్వలేదని, కనీసం ప్రగతి భవన్‌కు పూలే పేరు పెట్టిని వారు, కవిత బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని ఆమె మాటలు ప్రజలు నమ్మె స్థితిలో లేరని చెప్పారు. ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని, ఇప్పుడు ఆదే ధర్నా చౌక్‌లో కవిత పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రగతి భవన్‌కు పూలే పేరు పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ఈ నెల 11వ తేదీన ఫిలింనగర్‌లో పూలే 198వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, ఫిలింనగర్‌లో 7 అడుగుల పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, అన్ని పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం పూలే జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించలేనందున తామే పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కుందారం గణేషాచారి, విక్రమ్‌గౌడ్, కులకచర్ల శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్‌గా హేమ సునీత

తార్నాక, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :

దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్‌గా టి. హేమ సునీత, ఐ.ఆర్.ఎ.ఎస్ ఐ.ఆర్.ఎ.ఎస్ (ఇండియన్ రైల్వేస్ అకౌంట్స్ సర్వీస్) బాధ్యతలను స్వీకరించారు. 1993 బ్యాచ్‌కు చెందిన టి. హేమ సునీతగారు మంగళవారం దక్షిణ మధ్య రైల్వే ప్రధాన ఆర్థిక సలహాదారుగా బాధ్యతలు స్వీకరించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్,కోల్‌కతాలోని ఐ.ఐ.ఏం నుండి మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా పూర్తి చేసిన తర్వాత, శ్రీమతి టి. హేమ సునీత 1995లో భారతీయ రైల్వేలలో చేరారు.వడోదరలోని రైల్వే స్టాఫ్ కాలేజీ (ఇప్పుడు నేషనల్ అకాడమీ ఆఫ్ ఇండియన్ రైల్వేస్)లో శిక్షణా కోర్సులో మొదటి స్థానంలో నిలిచి నందుకు ఆమెకు "ది డిజి మెడల్" లభించింది. తరువాత ఆమెను దక్షిణ మధ్య రైల్వేకు నియమించబడి జె.ఏ.ఓ,పి.ఎఫ్‌పెన్షన్, డబ్లు. ఎ. ఓ,లాలగూడ, తిరుపతిలో ఎస్. ఎ. ఓ.కన్సక్షన్ గా విధులను నిర్వహించారు. దక్షిణ రైల్వేలో రెండు దశాబ్దాలకు పైగా ఆమె పదవీకాలంలో, ఆమె వివిధ హోదాల్లో పనిచేశారు. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ/ పెరంబూరులో ఆర్థిక సలహాదారు చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (ప్రాజెక్ట్స్)గా ఆమె ప్రతిష్టాత్మక వందే భారత్ ప్రాజెక్ట్‌లో పాలుపంచుకున్నారు.ఆమె లండన్ మరియు పారిస్‌లోని యూరోపియన్ బిజినెస్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొంది, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్, అక్రూవల్ అకౌంటింగ్, ఇంటర్నేషనల్ టాక్స్ లాస్ మొదలైన వాటిలో నైపుణ్యాన్ని సంపాదించారు.

అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా, ఆమె మలేషియా, సింగపూర్‌లోని ఐ.సి.ఎల్.ఐ.ఎఫ్,ఐ.ఎన్.ఎస్.ఈ. ఎ.డిలో శిక్షణ పొందారు. ప్రిన్సిపల్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ గా బాధ్యతలు స్వీకరించడానికి పూర్వం ఆమె మే 2023 నుండి దక్షిణ మధ్య రైల్వే ఫైనాన్షియల్ అడ్వయిజర్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్/ట్రాఫిక్ కాపెక్స్ మేనేజ్‌మెంట్‌గా విధులను నిర్వహించారు. ఆమె దక్షిణ మధ్య రైల్వేలోని స్కౌట్స్ గైడ్స్ (బుల్బుల్స్) రాష్ట్ర కమిషనర్‌గా ఉన్నారు.

నేత్రపర్వంగా సాగిన హనుమత్ కార్యసిద్ధి హోమం

గానం చేస్తున్న గాయకుడు చింతలపూడి త్రినాథరావు తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమత్ కార్యసిద్ధి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు బుగ్గాలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. పద్మావతి, నిర్మల, ముక్క రామకృష్ణ, వెన్నెల కంటి వెనకాల శిశు కుమార్, మురికి గణేష్, నన్ను కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని భక్తిగీతానాలాపన కార్యక్రమం జరిగింది. 'స్వరకిన్నెర' చింతలపూడి త్రినాథరావు రామచంద్రమూర్తిని కీర్తిస్తూ అద్భుతమైన పాటలతో తన గానంతో అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. కాగా 9న సుదర్శనహోమం, 10న శ్రీరామతారక హోమం, 11న చండీహోమం, 12న సింధూర అభిషేకం, అదే రోజు హనుమాన్ జయంతి ఉంటుందన్నారు. మన్యుసూక్త పూర్వ అష్టోత్తర శతకలశ ఘటాభిషేకం, పంచామృత, వివిధ ఫల రస అభిషేకం, ఆకుపూజ, వడమాల పూజలు, మంత్ర పుష్పం ఉంటుందన్నారు. అదే రోజు సాయంత్రం సత్యనారాయణస్వామి వ్రతాలుంటాయన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. 13న, నవగ్రహ రుద్రహోమం, పూర్ణాహుతి, 14న సీతారాముల కళ్యాణ రథోత్సవం, కోలాటం, అన్నసమారాధన ఉంటుందన్నారు. కాగా పునర్నిర్మాణ, దేవతాప్రతిష్ట జరిగి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా విశేష పూజలుంటాయన్నారు.

పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పూలే గుర్తుకురాలేదా

-ఎమ్మెల్సీ కవితను నిలదీసిన గుజ్జ కృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో గుర్తుకురాని జ్యోతిరావుపూలే విగ్రహం ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు.మంగళవారం కాచిగూడలో బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందుగోపాల్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ తదితరులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో గుజ్జ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా మీ తండ్రి కెసిఆర్, మంత్రిగా మీ సొదరుడు కెటిఆర్ ఉన్న సమయంలో అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని నిలదీశారు.కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ప్రగతి భవన్‌కు జ్యోతిరావుపూలే భవన్‌గా పేరుపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో కుల గణనను చేపట్టి బిసిల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు. బిసిలకు విద్య, ఉద్యోగ

రాయవరం పాఠశాలన సందర్శించిన ఎంఈఒ సత్తయ్య

విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలి

కొండపాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధంచేయాలని ఎంఈఒ బచ్చలి సత్తయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జరగబోయే వార్షిక పరీక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే వాటిని అన్‌లైన్ చేయాలని సూచించారు. పరీక్షలు ముగిసిన వెంటనే తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ప్రగతి పత్రాలను అందజేయాలన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా : ఎంఇవో

సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కొండపాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎంఇఒ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దమ్మక్కపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలకు ఎలాంటి అవసరం ఉన్న తనవంతుగా సహకరం అందిస్తానన్నారు. కార్యక్రమంలో కొండపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సముద్రాల శ్రీనివాస్, ఎఎపిసి చైర్మన్ కల్పన, ఉపాధ్యాయులు సంధ్య, శ్రీధర్‌రెడ్డి, అరుణ, పిఆర్‌టియు కుకునూరుపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కొండపాక పిఆర్‌టియు కొండపాక ప్రధాన కార్యదర్శి మహదేవు రాజు, తాజా మాజీ సర్పంచ్ మల్లేశం, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

మాట్లాడుతున్న లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం పట్టణంలోని 2వ వార్డులో నాయకులు బూరుగు లతకిష్టస్వామి, మాజీ కౌన్సిలర్ భూక్య సరోజన ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి జై బాపూ,జైభీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రిజర్వేషన్లు ఎత్తివేయడంతో పాటు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందని మండిపడ్డారు. ప్రజల హక్కులను కాలరాయాలని చూస్తున్న బిజెపిని రాష్ట్రంలో లేకుండా తరిమికొట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కోకన్వినర్ డాక్టర్ సూర్యవర్మ, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి పద్మరవిందర్, లావణ్య సది, భీక్యానాయక్, ఎండి హస్సన్, అక్కు శ్రీనివాస్, పిల్లి తిరుపతి, ఉన్నారు.

బహిరంగ ప్రదేశాలలో చెత్తవేస్తే జరిమాన

మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్

మాట్లాడుతున్న మల్లిఖార్జున్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త : బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని 1,3వ వార్డులలో చెత్త విభజనపై జరుగుతున్న అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ తమ ఇండ్లలోనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు.ఇప్పటి వరకు హుస్నాబాద్‌లో 40 శాతం మంది ఇండ్లలోనే చెత్తను వేరు చేసి ఇస్తున్నారని దీనిని 100 శాతానికి పెంచాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం, పర్యావరణ అధికారి రవికుమార్‌తో పాటు వార్డు ఆఫీసర్లు, బసిల్ ఫౌండేషన్ సూపర్‌వైజర్ నవీన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, అత్తు

సిద్ధిపేట అర్బన్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. సిద్ధిపేట పట్టణంలో మంగళవారం ఏఐసిసి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను 38, 17, 18 వార్డులలో నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తుందని ఈ కుట్రలను ప్రతిపౌరుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న మోడీ సర్కార్‌కు సమయం వచ్చినప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కార్యక్రమంలో నాయకులు, వార్డు ఇంచార్జిలు సాకి అనంద్, బొమ్మల యాదగిరి, గంప మహేందర్‌రావు, లక్ష్మీ, పూజల గోపికృష్ణ, షాబుద్దీన్, సతీష్‌గౌడ్, సాయిప్రతాప్, రాకేష్, అరవింద్, సంతోష, రజిని, రేణుక, భవాని, బైరి నాగమణి, బైరి ప్రవీణ్, సీతాబాలు పాల్గొన్నారు.

పట్టణంలో పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



గొల్లపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు మండలంలో పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

బహుజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

గజ్వేల్ ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):

కాంగ్రెస్‌ప్రభుత్వం బహుజనులకు అనేక సంక్షేమ పథకాలను అందించేందుకు పెద్దపీట వేస్తుందని ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొండాపూర్, గొల్లపల్లి, వెంకటాపూర్ బిజి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలువేసి ప్రతిజ్ఞ నిర్వహించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎస్సీ వర్గీకరణ, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి దళితులను ఆదుకుంటుందని, వందలాది ప్రైవేట్ యూనివర్సిటీలు గత ప్రభుత్వంలో తీసుకువచ్చి పేదలను చదువుకు దూరం చేసిందని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ఉచితంగా విద్యను అందించే సదుద్దేశం తో ముందుకు సాగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు మహేష్, మహేందర్‌రెడ్డి, కొండపోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మునీర్, కాంగ్రెస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, జంగని ఐలయ్య, తిరుపతిరెడ్డి, పనుగంటి రాజు, భూమల్ల బీరయ్య, జనార్థన్‌రెడ్డి, రమేష్, పొన్నారెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

చిన్నకోడూరు/నంగునూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

బిజెపి సర్కారు రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల కో-ఆర్డినేటర్లు సాకి అనంద్, షాబుద్దీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని గాడిచెర్లపల్లి, చౌడారం, మేడిపల్లి గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సర్కారు చేస్తున్న కుట్రలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీకాంత్, భూపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, అనిల్, రాజేష్, వెంకట్, ప్రశాంత్, జగన్, శేషు, రాకేష్, రాజు, గణేష్, ఎల్లారెడ్డి, హరిబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

నంగునూర్‌లో...

రాజ్యాంగ రక్షణ ధ్యేయంగా పేదవాడి కళ్లలో ఆనందమే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు పని చేస్తుందని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముగ్ధంపూర్, రాంపూర్ గ్రామాలలో జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. రాంపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించేలా రాజ్యాంగంపై చేసిన కుట్రలను ప్రతి పౌరుడు తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జిలు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం, నాయకులు శంకర్, యాద గిరి, రమేష్, శ్రీకాంత్‌యాదవ్, రవీంద్రచారి, బాలయ్య, రాములు, బస్వరాజు, ఇమ్రాన్, శ్యామ్ రెడ్డి, ఆశోక్, సురేష్, నర్సింలు, రజినికాంత్, పర్శ రాములు, లింగం, భాస్కర్, రాజు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

సాయి జిడిఆర్ పాఠశాలలో టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్

గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని సాయి జిడిఆర్ ఉన్నత పాఠశాలలో టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమాన్ని టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32 మంది విద్యార్థులు పాల్గొని ఎల్లో బెల్ట్ పొందగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌గుప్త, బాలల సంక్షేమ సమితి జిల్లా సభ్యులు దేశబోయిని నర్సింలులు విద్యార్థులకు బెల్టులతో పాటు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోయిల ఆంజనేయులు, ట్రెజరర్ కుంట సత్యం, మాస్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చిన్నారులకు ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు

గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని కొండపాక సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ అండ్ రీసెర్చ్ ట్రస్ట్ ఆఫీసర్ జగన్నాథశర్మ తెలిపారు. ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 120 మంది విద్యార్థులకు ఉచిత గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా జగన్నాథశర్మ మాట్లాడుతూ ట్రస్టు ద్వారా దేశంలో నాలుగు ప్రాంతాల్లో చిన్నారుల హృదయ ఆరోగ్య సంరక్షణ కోసం సేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు 30వేల మంది చిన్నారులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి గుండె ఆపరేషన్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు, ట్రస్టు నిర్వాహకులు విశ్వనాథ్, డాక్టర్ గణేష్, నర్సింగ్ సిబ్బంది, పాఠశాల ప్రధానాచార్యులు హరిణ పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి

నర్సాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని హెటిరో గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శుభదీప్‌సిన్హా అన్నారు. నర్సాపూర్‌సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో వార్షికోత్సవాన్ని విద్యార్థులు అధ్యాపకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెటిరో గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శుభదీప్ సిన్హా ఫౌండర్ అండ్ డైరెక్టర్ నోహ తెరపిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ నర్రా ఉపేంద్ర, చౌదరి, కేబి ల్యాబ్స్ హెడ్ టెక్నికల్ డాక్టర్ సోమేశ్వరరావులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుభదీప్ సిన్హా మాట్లాడుతూ మిగతా రంగాల్లో తో పోల్చుకుంటే ఫార్మసీ రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. హైదరాబాదులో ఫార్మారంగం ముందు వరుసలో ఉందన్నారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినం చేసుకోవాలన్నారు. నర్రా ఉపేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ప్రయోగాలు చేస్తూ వాటిపై దృష్టి సారించి కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. విష్ణు విద్యాసంస్థల సెక్రటరీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ ఫార్మసీ కళాశాల మంచి వాతావరణంలో ఉందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులందరూ ఉండటంతో పాటు మౌలిక వసతుల తో కూడిన ప్రయోగశాలలు ఉన్నాయని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థుల నృత్యాలు, ఆటలు, పాటలు అందరిని అలరించాయి. ఈ పోటీలోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌తో పాటు హెచ్ఓడీలు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మి, సంధ్యరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): పట్టణంలోని శ్రీసీతారామ ఉమా మహేశ్వరాలయం బ్రహ్మోత్సవాలు త్వరలో జరగనుండగా ఆలయ భక్త బృందం మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవా లలో భాగంగా ఐదురోజులపాటు జరిగే కార్యక్రమాలకు, కళ్యాణోత్సవాలకు, రథోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతిరోజు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ సీతారామ ఉమా మహేశ్వర స్వామి దేవాలయ భక్త బృందం పాల్గొన్నారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు : మాజీ కౌన్సిలర్

పటాన్‌చెరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 25ఖివ వార్షికోత్సవ వేడుకల్లో సిఐ రవీందర్ రెడ్డిశ్రీతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మోలిక వసతులను కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హెచ్ఎం మంగీలాల్‌ఖితో కలిసి మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీధర్‌రెడ్డి, వెంకటయ్య, మాజీ వార్డ్‌మెంబర్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆడియోలో అధునాతన పరిజ్ఞానం

ప్రా. బ్రాండెన్ బర్గ్

పటాన్‌చెరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ప్రపంచ ప్రఖ్యాత ఆడియో టెక్నాలజీ మార్గ దర్శకుడు, బ్రాండెన్ బర్గ్ ల్యాబ్స్ జీఎంబీహెచ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి, జర్మనీలోని ఇల్మెనావ్ టెక్నికల్ విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ కార్ల్ హీన్జ్ బ్రాండెన్ బర్గ్, 'ఆడియో, అకౌస్టిక్స్ & సిగ్నల్ ప్రాసెసింగ్ అనువర్తనాలు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆడియో రంగంలో చోటుచేసుకుంటున్న అధునాతన పరిజ్ఞానంపై లోతైన అవగాహన కల్పించారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) మంగళవారం సిగ్నల్ ప్రాసెసింగ్, అంతర్జాతీయ కెరీర్ అభివృద్ధి రంగాల విశిష్ట వక్తలతో నిపుణుల ఉపన్యాసాల శ్రేణిని నిర్వహించింది. ఆడియో కోడింగ్ పరిణామం, శ్రవణ అవగాహనలో పురోగతి, మ్యూజిక్ ఇన్ఫర్మేషన్ రిట్రీవల్ (ఎంఐఆర్), స్పేషియల్ ఆడియో, హెడ్ ఫోన్ ఆధారిత లిజనింగ్ టెక్నాలజీల వంటి ఉద్భవిస్తున్న ధోరణులను ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్ వివరించారు. ఎంపీ3 ఫార్మాట్ కీలక ఆవిష్కర్తలలో ఒకరిగా పేరొందిన ప్రొఫెసర్ బ్రాండెన్ బర్గ్, ఓకియానోస్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై లోతైన అవగాహన కల్పించారు. లీన మయ్యే ఆడియో అనుభవాల భవిష్యత్తు పథం గురించి విహంగ వీక్షణం చేశారు. రూమ్ అకౌస్టిక్స్ ఇంటిగ్రేషన్, రెండరింగ్ టెక్నిక్ పురోగతి, వాటిని వ్యక్తిగతీకరించడం గురించి చెప్పారు. 2026 నాటికి క్యూ4లో ప్రారంభించే అవకాశం ఉన్న బిల్ట్‌ఇన్ హెడ్‌ట్రాకింగ్ సెన్సార్ లతో కూడిన కొత్త హెడ్ ఫోన్ ఉత్పత్తి కోసం ప్రణాళికలను కూడా ఆయన వెల్లడించారు.ఆయనతో పాటు న్యూఢిల్లీలోని సెరాఫిమ్ కమ్యూనికేషన్స్ ఎల్ఎల్పీ వ్యవస్థాపకురాలు, ముఖ్య కార్యనిర్వహణాధికారి సునందరావుఎర్రెమ్, 'జర్మనీలో వృత్తిపరమైన అవకాశాలు' అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువ ఇంజనీర్లకు ప్రపంచ కెరీర్ అవకాశాలను, ముఖ్యంగా జర్మన్ ఆవిష్కరణ, సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో అన్వేషించడానికి మార్గాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ చర్చలు ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ముగిశాయి. అతిథులిద్దరూ విద్యార్థుల ప్రశ్నలకు తగిన జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.తొలుత, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, అతిథులను సత్కరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, విద్యార్థులకు పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈఈసీఈ ప్రొఫెసర్ టి.త్రినాథరావు వందన సమర్పణ చేశారు.అంతర్జాతీయ సహకారాలను పెంపొందించడంతో పాటు సాంకేతిక, వృత్తిపరమైన వృద్ధిలో అత్యాధునిక పరిణామాలకు విద్యార్థులకు తెలియజేయడం ద్వారా ఈఈసీఈ విభాగం విద్యా నైపుణ్యానికి తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

ఆదర్శపాఠశాలను సందర్శించిన విద్యార్థులు

ఆదర్శ పాఠశాలను సందర్శించిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

బెజ్జంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండలంలోని ఆదర్శ పాఠశాలను మంగళవారం ముత్తన్నపేట గ్రామంల గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ పాఠశ్చాలను సందర్శించి భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం,జీవ శాస్త్రం ల్యాబ్‌లను విద్యార్థులు పరిశీలించారు. అలాగే వివిధ రకాల జీవుల స్పెసిమెన్‌లు,ఆకు యొక్క కణాలను, మైక్రో స్కోప్‌లో తిలకించారు. మానవుని అస్థిపంజరం,వివిధ రకాల ఆయస్కాంతాలు వాటి ధర్మాలు,స్మూత్గేజ్‌నుపయోగించి పేపర్ మందాన్ని కనుక్కోవడం ప్యానల్ బోర్డు ఉపయోగం, బొమ్మల తయారీ టిఎల్ఎం ఉపయోగం వంటి పలు అంశాలపై ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సుజాత తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునంద, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీవిద్య, బిగుళ్ల బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

మర్కుక్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త): పేదలకు సిఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. మర్కుక్ గ్రామానికి చెందిన చింతకాయల దివ్య ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60వేల చెక్కును మంగళవారం మాజీ సర్పంచ్ భాస్కర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. సిఎం సహాయనిధిని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాపురెడ్డి, సతీష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి : వనేష్

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 8,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ నేడు(బుధవారం) తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఉదమం 10గంటలకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యెడల వనేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రైతులపై భారం మూపుతోందని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్రంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇక రాష్ట్ర ప్రభుత్వం విషయానికి వస్తే ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ 2లక్షల రుణమాఫీని ఆంక్షలు లేకుండా మాఫీ చేయడంతో పాటు మిర్చికి 25వేల మద్దతు ధర ప్రకటించాలని,వడ్లకు రూ 500ల బోనస్ ప్రకటించాలనే డిమాండ్‌తోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆశ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

మెదక్ అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: ఆశ యూనియన్ జిల్లా 13వ మహాసభ సోమవారం నిర్వహించి ఆశ యూనియన్ నూతన జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా శ్యామల, ఉపాధ్యక్షురాలుగా పుష్ప, కార్యదర్శిగా సావిత్రి, కోశాధికారిగా స్వప్న, కమిటీ సభ్యులుగా దుర్గ రాణి, పద్మ, దేవమ్మ, మాధవి, మంజుల, దుర్గ భవాని, సుజాత, ఎం.పద్మ, గీత, భాగ్యమ్మలను ఎన్నుకోవడం జరిగింది. రాబోయే కాలంలో ఆశాల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్

బిజెపిలో చేరిన యువకులకు కండువాలు కప్పుతున్న దృశ్యం

బిజెపిలో చేరిన యువకులు

టేక్మాల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై పలువురు యువకులు బిజెపిలో చేరారు. మంగళవారం టేక్మాల్ మండలం పల్వంచ గ్రామానికి చెందిన యువకులు కిరణ్, సత్యనారాయణ బిజెపిలో చేరారు. వీరికి అందోల్ నియోజకవర్గం కన్వీనర్ మఠం చంద్రశేఖర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో టేక్మాల్ మండలంలో మెజారిటీ స్థానాలను గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, శామయ్య, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధరాములు, జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యానాయక్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షులు వడ్డే రాములు, అంబయ్య, పుండరీకం, బూత్ అధ్యక్షులు బాలరాజ్‌గౌడ్, సురేష్, వినోద్‌కుమార్, శ్రీకాంత్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, శంకర్, శేఖర్ బాబు బిజెపి నాయకులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులు

గాంధీనగర్‌లో ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

కంగ్టి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని గాంధీ నగర్‌లో కొన సాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని మండల ప్రత్యేక అధికారి, ఏడిఏ నూతన్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన్ కుమార్ మాట్లాడుతూ 15 మంది బేస్‌మెంట్ వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకుంటున్నారన్నారు. ఇదిలా ఉండగా గ్రామంలోని నర్సరీని, జర్మినేషన్ (విత్తనాలు మొలకెత్తడం)లను పరిశీలించారు. మండల పరిధిలోనిసాధు తండాలో కొత్త చేతిపంపును బిగింపచేసినట్లు పేర్కొన్నారు. జంగిబి గ్రామా నికి సంబంధించిన నర్సరీని పరిశీలించారు.గాంధీనగర్‌లో నర్సరీని బాగా పెంచాలని పంచాయితీ కార్యదర్శిని నూతన్‌కుమార్ ఆదేశించారు. కార్య క్రమంలో గాంధీనగర్, జంగిబి, సాధువుతాండాల పంచాయితీ కార్య దర్శులు శిరీష, సంతోషిని, లొంగయ్యలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

హరిదాస్‌పూర్‌కు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ

హరిదాస్‌పూర్‌కు ఆర్టీసి బస్సును పునరుద్ధరిస్తున్న దృశ్యం

కొండాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని హరిదాస్ పూర్‌కు ఆగిపోయిన ఆర్టీసి బస్సు సేవలను మంగళవారం పునరుద్ధరం చారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణం నుంచి చెర్ల గోపులరం మీదుగా హరిదాస్‌పూర్‌కు బస్సును ఆర్టీసి ఆర్ఎం, డిపో మేనేజర్ గ్రామస్థులు హర్ష ధ్వానాలు చేస్తుండగా బస్సును ప్రారంభించారు. గ్రామంలో 4 సంవత్స రాల క్రితం భారీ వర్షాలు చెర్లగోపులారం చెరువు కట్ట తెగిపోవడంతో బస్సు రావడాన్ని నిలిపివేశారు. ఇటీవల చెరువు కట్టకు మరమ్మత్తు పనులు పూర్త వడంతో గ్రామానికి బస్సు సర్వీసును పునరుద్ధరించామని డిపో మేనేజర్ ఉపేందర్ తెలిపారు. గ్రామానికి బస్సు సర్వీసు పునరుద్ధరణ కావడంతో గ్రామస్థులు పరిసర గ్రామాల ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డ్రైవర్ కండక్టర్ మాజీ సర్పంచ్ ప్రకాష్, రత్నయ్య, ఎస్సీ సెల్‌నాయకులు ప్రేమానందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలంటూ ఎఐఎఎన్‌జిఓల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఏఎన్‌జిఓ బాధ్యులు

కంది, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్న అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రక్షణ మంత్రిత్వ శాఖచే గుర్తింపు పొందిన ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొ న్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.

పాపన్నపేట డిసిసిబికి ఉత్తమ ప్రతిభ అవార్డు

పాపన్నపేట డిసిసిబికి ఉత్తమ ప్రతిభ ఆవార్డును అందచేస్తున్న దృశ్యం

పాపన్నపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: ఉమ్మడి మెదక్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి పాపన్నపేట డిసిసిబి బ్యాంక్‌కు ఉత్తమ ప్రతిభా అవార్డును ప్రకటించారు. సోమవారం రాత్రికి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సీఈఓ శ్రీనివాస్, డిడిఎంలు కృష్ణతేజ, నిఖిల్‌కుమార్ మేనేజర్ కిషన్‌కు సంగారెడ్డిలో ఉత్తమ ప్రతిభ అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కిషన్ మాట్లాడుతూ 39 కోట్ల రూపాయల వ్యాపారం నుంచి 51.5 కోట్లకు వ్యాపారాన్ని తీసుకుపోయామన్నారు. బ్యాంకుకు ఉత్తమ ప్రతిభ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. బ్యాంకులో గోల్డ్‌లోన్, లాంగ్‌టర్మ్ తదితర రుణాలు అందిస్తున్నామన్నారు. బంగారంపై తక్కువ వడ్డికి రుణాలు అందిస్తున్నామన్నారు.

ఎమ్మెల్సీ సేవా కార్యక్రమాలు భేష్

రామచంద్రాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి తన ట్రస్టు ద్వార ప్రజలు దాహర్తిని మినరల్ వాటర్‌తో తీరుస్తూ ప్రజలచే భేష్ అనిపించుకుంటున్నారు. పట్టణంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో కొనసాగిన పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షల వ్యాల్యూషన్ కేంద్రాల వద్ద ప్రజలు మినరల్ వాటర్ అందిస్తూ దప్పికను తీరుస్తున్న అంజిరెడ్డి సేవలను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

కనుల పండువగా కొనసాగిన జోగినాథ రథోత్సవం

హాజరైన వేలాది మంది భక్తులు

జోగిపేట ఏప్రిల్ 8, ప్రభాతవార్త:

జోగినాథస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమైన రథోత్సవం కార్యక్రమం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా గౌని చౌరస్తాలోలో ఉంచిన జోగినాథ రథాన్ని ఆకర్ష ణీయంగా అలంకరించారు. ప్రతీ స్టెప్పుకు ఓమాదిరి గా రంగురంగుల విద్యుత్‌దీప కాంతులతో ఎంతో అందంగా అలంకరించారు. రథోత్సవ కార్యక్రమా నికి ముందుగా రాత్రి తొమ్మిదిన్నర గంటలకు వివిధ కులవృత్తులవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టుపరవటం, అన్నరథి పోయటం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమానికి చుట్టపక్కల గ్రామాల నుంచి భారీ జనసందోహం తరలివచ్చారు. మొత్తానికి రాత్రి పదకొండున్నర

విద్యుదీపాలతో వెలిగిపోతున్న జోగినాథస్వామి రథం

తరువాత ఆశేష జనసందోహం మధ్య శివ నామ స్మరణలతో జోగినాథ రథం ముందుకు సాగింది. పోచమ్మ దేవాలయం, పబ్బతి హనుమాన్ మందిరం నుండి వైక్రాంతగిరి అయిన జోగినాథ గుట్టకు తెల్లవారు జామున మూడు గంటలకు రథం చేరుకుంది. ఈ రథోత్సవంలో భాగంగా చిన్నారుల నాట్యప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నాట్యప్రదర్శన చేసిన చిన్నారులకు ఆలయ కమిటీ చిరు సత్కారం చేశారు. మొత్తానికి జోగినాథస్వామి జాతర ఉత్స వాల్లో అత్యంత ముఖ్యమైన రథోత్సవం ఘట్టం కన్నులపండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు శివశంకర్, పట్టూరి శివశేఖర్, సురేందర్‌గౌడ్, రామాగౌడ్, రంగ సురేష్‌గుప్త, డాకూరి వెంకటేశం, సార శ్రీధర్, పిట్ల లక్ష్మన్, తమ్మలి నర్సింలు, కొత్త శ్రీనివాస్, బేలూరి రవీందర్, పురం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ప్రపంచ దేశాలకు ఆదర్శం భారత రాజ్యంగం

-మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్

జహీరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: భారత రాజ్యంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని మాజీమంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్ర శేఖర్ అన్నారు. మంగళవారం మొగుడంపల్లి మండల పరిధిలోని విట్టునాయక్ తండాలో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి హక్కు అని గుర్తుచేశారు. కార్యక్రమంలో టిపిసిసి ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ మక్సూద్, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గుండారెడ్డి, హర్షద్, జమా పటేల్ పాల్గొన్నారు.

ఐఐటిని సందర్శించిన ప్రభుత్వ విద్యార్థులు

కంది, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఐఐటిని కందితో పాటు మండల పరిధిలోని కవలంపేట్, ఉత్తర్‌పల్లి, జుల్కల్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులు మంగళవారం కళాశాలను సందర్శించారు. కళాశాలలో విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ప్రత్యక్షంగా మాశారు. విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు విద్యార్థులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ప్రొఫెసర్లు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వార ఐఐటి గురించి అవగాహన కల్పించారని ఎంఈఓ జోగప్ప పేర్కొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

నర్సాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని నర్సాపూర్ కోర్టు న్యాయవాదులు అన్నారు.మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఆర్.సిరి సౌజన్య ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మండల్ లీగల్ సర్వీసెస్ న్యాయవాదులు మధుశ్రీశర్మ, సిహెచ్ స్వరూపరాణి, రాజునాయక్, సాయిరాం, రవినాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, తండ్రి ఆస్తిలో ఆడపిల్లలకు సమాన వాటా, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్స్ చట్టం, షీ టీం తదితర చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఉపాధ్యాయులు సామ్యనాయక్, వీరేష్, వెంకట్‌రెడ్డి, బాలకిషన్, శ్రీని వాస్, నాగమణి, సుచరిత, సునీత, పుష్పలత, ఇందిరా, హేమలత, లక్ష్మి, లీగల్ సర్వీస్ సిబ్బంది, అంజయ్య, అరుణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో శ్రీరేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలు

కనుల పండువగా శ్రీ ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణం

నర్సాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : సునీతాలక్ష్మారెడ్డి కాలనీలోని శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ 4వ వార్షికోత్సవ జాతర ఉత్సవాలు నిర్వహించారు. నర్సాపూర్ పట్టణంలోని 2 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మినాగేష్ ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని సునీతా లక్ష్మారెడ్డి కాలనీలోగల శ్రీఎల్లమ్మ దేవి ఆలయంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జమదగ్నిల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. అంతేగాక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు సామూహిక బోనాల ఊరేగింపు, ఒడిబియ్యం సమర్పణ వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వార్షిక జాతర ఉత్సవ మహోత్సవాలకు, శివాలయ పూజారి గురుస్వామి వీరప్పగురూజీ, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ తో పాటు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 2 వ వార్డు మాజీ కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్,12 వ వార్డు మాజీ కౌన్సిలర్ లక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ రావు కాలనీ, సునీత లక్ష్మారెడ్డి కాలనీ ప్రజలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థికి లాప్‌టాప్ అందజేత

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త : చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన రాజు కూతురు ప్రేమలత నర్సాపూర్లోని బివిఆం ఐటిలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. పై తరగతులకు లాప్టాప్ అవసరమని తల్లిదండ్రులకు తెలపగా, కూలిపనులు చేస్తేనే కానీ పూట గడవని పరిస్థితి వారిది. విషయం తెలుసుకున్న సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్, శివ నాయక్ హెచ్ టు హెచ్, అహిల్య ఉమెన్ ఫౌండేషన్ సహకారంతో మంగళ వారం ఖాజాపూర్ తండాలో విద్యార్థినికి ల్యాప్టాప్ ను అందించారు. లాప్టాప్ రావడానికి సహకరించిన స్వచ్ఛంద సంస్థ సభ్యులకు, సానిక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ నాయక్ కు విద్యార్థిని ప్రేమలతో కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రవి, సురేష్, రామ్ చరణ్ పాల్గొన్నారు.

పట్టణంలో సంఘీభావ నిధిని వసూలు చేస్తున్న సిఐటియు

సంఘీభావ నిధులు సేకరించిన సిఐటియు

సదాశివపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: అంటరానితనం, కుల వివక్షత, సామాజిక పీడనపై పెద్దఎత్తున కార్మికులపై ప్రభావం ఉందని, కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని కార్మాకుల వద్ద సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు మంగళవారం సామాజిక సంఘీభావ నిధిని ప్రజల నుంచి సేకరించారు. ఈ నెల 14వ తేదీ వరకు సామాజిక వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తు మన్నారు. సామాజిక అంశాల పట్ల పోరాడే సామాజిక సంఘాలకు సిఐటియు తన వంతుగా కార్మికుల దగ్గర నుంచి విరాళాలు సేకరించి సంఘాలకు అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహులు, రాజు కృష్ణమూర్తి, సుధాకర్, అక్షరంగౌడ్,వెంకటేష్, హాజీ, భూషణం, శేషం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

పాపన్నపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: పాపన్న సంస్థానాదీషుల కుటుం బానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి కుటుంబానిన మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మంగళవారం పరామర్శించారు. డాక్టర్ శ్రీధర్‌రెడ్డి మరణించిన విషయాన్ని తెలుసుకున్న మైనంపల్లి మన్మంత్‌రావు దైలాపూర్‌కు చేరుకుని శ్రీకాంత్‌రెడ్డిని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, రాము, నరేదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

కొల్చారం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సిద్ధిరాములు సోదరుడు ఇటీవల విద్యుత్ ప్రమాదంలో శనివారం మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సంతోష్, మేఘమాల, పార్టీ అధ్యక్షులు గౌరి శంకర్, గుడాల నర్సింలు, ప్రభాకర్, దుర్గయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్, సోమ నర్సింలు, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల నిధులు దుర్వినియోగం

చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సభ్యుల ఫిర్యాదు

సదాశివపేట ఏప్రిల్ 8 ప్రభాతవాక: స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు చేసిన నిధులను దుర్వినియోగం చేసిన అధికారిపై తగిన చర్యలు తీసుకొని నిధులు రికవరీ చేయాలని కోరుతూ సదాశివపేట పట్టణానికి చెందిన పలు మహిళా సంఘాల సభ్యులు మంగళవారం నాడు మున్సిపల్ కమిషనర్ ఉమా ను కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు .. ఆర్పీగా పని చేసినా పద్మ గత కొన్ని సంవత్సరాల నుండి పొదుపు సంఘాల నుంచి తీసుకున్న డబ్బులను సక్రమంగా వినియోగించుకోకుండా సొంత అవసరాలకు వాడుతుందని, విషయాన్ని గుర్తించి ఆమెను నిలదీయగా టిఎంసి, సీఈఒ ల సమక్షంలో, దుర్వినియోగం అయిన ఏడులక్షలనుండి మూడు లక్షలు మాత్రమే తాను చెల్లిస్తానని హామీ పత్రంరాసి ఇచ్చిందని, వాయిదా దాటినప్పటికీ ఒప్పుకున్న డబ్బులు చెల్లించడం లేదని, ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నం చేయగా ఇల్లుకు తాళం వేసి వెళ్లిపోయిందని, ఫోన్ కూడా అందుబాటులో లేదని కమిషనర్‌కు వివరించారు. సువర్ణ,,రమాదేవి మేడంలు ముందుకు వచ్చి ఆమెతో డబ్బులు కట్టిస్తామని హామీ ఇచ్చారని, అందుకే పై అధికారులకు ఎవరికీ ఫిర్యాదు చేయలేని వారు కమిషనర్ కు వివరించారు. నిధులు దుర్వినియోగం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకొని డబ్బును రికవరీ చేయాలని వారు కోరారు. ఈ విషయమై పి ఎం సి సువర్ణ ను వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలోని స్వయం సహాయక సంఘాల నుంచి ఏడు లక్షల రూపాయలు దుర్వినియోగమైన మాట వాస్తవమేనని,అందులో నుంచి మూడు లక్షల కట్టడానికి పద్మ ముందుకు వచ్చిందని ప్రస్తుతం ఆమె పట్టణంలో లేదని వారి సొంత ఊరికి వెళ్లిపోయిందని, ఇదే విషయాన్ని పిడికి ఫిర్యాదు చేయనున్నట్టు ఆమె తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

నంది కంది ఎంపిపిఎస్ పాఠశాలను సందర్శిస్తున్న రూం టు రీడ్ ఇండియా ప్రతినిధులు

కంది పాఠశాలను సందర్శించిన రూం టు రీడ్ ఇండియా ప్రతినిధులు

సదాశివపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని నంది కంది గ్రామాలోని ఎంపిపిఎస్ పాఠశాలను మంగళవారం ఫ్యాక్ట్ సెట్ సాఫ్ట్‌వేర్, రూం టు రీడ్ ఇండియా ప్రతినిధులు సందర్శించారు. రూమ్ టు రీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రంథాలయాన్ని పరిశీలించారు. గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యతను వివరిం చారు. విద్యార్థులతో కలిసి పుస్తక పఠనం, చిత్ర లేఖనం సంస్థ ప్రతినిధి మికేల అలెగ్జాండ్రా చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు వినయ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవయ్య, రూమ్‌టు రీడ్ ఇండియా కంట్రీ ప్రతినిధులు మోహిత్ మిశ్రా, రాష్ట్ర ప్రతినిధులు నరసింహచారి, యశస్విని, ప్రభు, పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ర్యాంకర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

గ్రూప్-2 రాష్ట్ర ర్యాంకర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సిర్గాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: గ్రూప్-2లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామానికి చెందిన మనోహర్‌రావును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో మంగళ వారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ యువకులు క్రమశిక్షణతో చదువును అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, అందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్ర మంలో నాయకులు నర్సారెడ్డి, పండరినాథ్‌రావు, దారం శంకర్ ఉన్నారు.

చీమల్‌పాడ్‌లో సన్న బియ్యం పంపిణీ

సిర్గాపూర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీమల్‌పాడ్ గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ సాల్మన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా మాజీ సర్పంచ్ సాల్మన్ మాట్లాడుతూ ఎన్నికలో కాంగ్రెస్ చేసిన ప్రతి హామిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తూ వస్తున్నారన్నారు. రేషన్‌కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందచేస్తారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్'

-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరపతిరెడ్డి

మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

న్యాల్‌కల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలకు ప్రజలు జోరుగా హుషారుగా పాల్గొంటున్నారని జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మెటల్‌కుంట గ్రామ మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి అన్నారు. వారంరోజులుగా న్యాల్‌కల్‌తోపాటు మెటల్‌కుంట, వడ్డి, చాల్కి, ముంగి, రేజింతల్ తదితర గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాం గంపై ప్రజలకు అవగాహన కల్పించారని, బిజెపి కేంద్ర మంత్రి అమిత్‌షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో చేసిన వాఖ్యలపై ప్రజలకు వివరించామన్నారు. బిజెపి నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు పార్టీ అధిష్టానం పిలుపు మేరకు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్దిలింగయ్యస్వామి, ముంగి శ్రీనివాస్‌రెడ్డి, రత్నం, శ్రీనివాస్ రెడ్డి, సిరాజుద్దీన్, శివరాజ్‌పాటిల్, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

3 పాఠశాలల విద్యార్థులకు బూట్ల పంపిణీ

రామచంద్రాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: తెల్లాపూర్‌లోని 3 పాఠశా లల్లో(తెల్లాపూర్,ఇందిరానగర్, గోవన్నపల్లె తండా) విద్యను అందుకుం టున్న విద్యార్థులకు నైబర్ హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బూట్లను పంపిణి చేశారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా నైబర్‌హుడ్ అసోసి యేషన్ వారు ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు షాసీలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, ఎల్లెన్ రాణి, రవళి, అసోసియేషన్ ప్రతినిధులు కవితా జాలే, ఆర్వి రామ మూర్తి, పి రవి రమణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సన్మానించిన మాజీ ఎంపిపి

తహసీల్దార్ భాస్కర్‌ను సన్మానిస్తున్న మాజీ ఎంపిపి

కంగ్టి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: మండలానికి నూతన వచ్చి తహసీల్దార్ గా బాధ్యలు స్వీకరించిన భాస్కర్‌ను మంగళవారం మాజీ ఎంపిపి అధ్య క్షులు సంగీత వెంకట్‌రెడ్డి మాజీసర్పంచ్ సిద్దుపాటిల్, నాయకులు సత్తప్ప, బన్సీలాల్‌ను మర్యాద పూర్వకంగా రెవిన్యూ కార్యాలయంలో కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఇదిలా ఉండగా మండలంలో ఇంత వరకు తహసీల్దార్‌గా సేవలు అందించిన జుబేర్ హైమద్ జహీరాబాద్ నియోజక వర్గంలోని మొగుడంపల్లి మండలానికి బదిలీ కాగా మాజీ ఎంపిపి జుబేర్ హైమద్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

సన్న బియ్యం పంపిణీ

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకాన్ని మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, నాయకులు గంగా నరేందర్లు ప్రారంభిం చారు. వారు మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో నిరుపేదలకు లబ